quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 257 | జూన్ 11 మంగళవారం 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8



## సోనియా కుటుంబంతో హసీనా భేటీ

### ఆత్మీయంగా పకలరించుకున్న నేతలు

న్యూఢిల్లీ,జూన్10 క్విక్ టుడే : కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాను.. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా సోమవారం ఢిల్లీలో కలిశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన హసీనా సోమవారం స్వదేశానికి తిరిగి వెళ్లనుండగా.. హస్తినలో సోనియా కుటుంబ సభ్యులతో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. హసీనా, సోనియా భేటీలో ఇరు కుటుంబాల మధ్య ఉన్న అనుబంధాన్ని మిగతా 2వ పేజీలో..

## 3కోట్ల ఇళ్ల నిర్మాణం

ప్రధానమంత్రి ఆవాస్ యోజనతో పేదలకు లబ్ధి

తొలి కేబినెట్‌లో మోడీ నిర్ణయం 2

# బీజేపీకే కీలక శాఖలు

పాత మంత్రులకు తిరిగి అవే శాఖల కేటాయింపు

హోంమంత్రిగా అమిత్ షా.. రాజ్‌నాథ్‌కు రక్షణశాఖ

నిర్మలకు ఆర్థిక శాఖ,..జైశంకర్‌కు విదేశాంగ శాఖ

నితిన్ గడ్కరీకి రోడ్డురవాణా...అశ్వినీ వైష్ణవ్‌కు రైల్వే

రామ్మోమన్ నాయుడుకు పౌరవిమానయానం

కిషన్ రెడ్డికి గనుల శాఖ..బండికి హోంశాఖ సహాయం

దక్షిణాది మంత్రులకు అప్రధాన శాఖలు

ఉత్తరాది వారికే పెద్దపీట వేసిన మోదీ

న్యూఢిల్లీ,జూన్10 : ప్రధాన పోర్టుఫోలియోలను ప్రధాని బిజెపి నేతలకే కేటాయించారు. దక్షిణాది రాష్ట్రాలకు అప్రధాన కేటాయింపులు చేశారు. కేవలం ఉత్తరాది వారికే ప్రధాన శృాఖలు కేటాయించడం గమనించవచ్చు. అలాగే పాతవారికి పాతశాఖలనే కేటాయించడం విశేషం. అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, నితన్ గడ్కరీలకు గతంలో నిర్వహించిన శాఖలనే కేటాయించారు. అమిత్ షాకు హోం, నిర్మలకు ఆర్థికశాఖ, నితిన్ గడ్కరీకి రోడ్డు,రవాణా, రాజ్‌నాథ్‌కు రక్షణశాఖలను కేటాయించారు. ఈమేరకు కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. టిడిపి నుంచి కొతత్గా కేబినేట్‌లో చేరిన రామ్మోమన్ నాయుడుకు కేంద్ర విమానయాన శాఖను కేటాయించారు. ఇప్పటి వరకు దీనిని జ్యోతిరాదిత్య నిర్వహించారు. భాజపా సీనియర్ నేత నితిన్ గడ్కరీకి మరోసారి రోడ్లు, రవాణా శాఖ కేటాయించారు. మోదీ 2.0లో విదేశీ వ్యవహారాల బాధ్యతలను చేపట్టిన జై శంకర్‌కు మళ్లీ అదే శాఖ బాధ్యతలను అప్పగించారు. ఆర్థిక శాఖ బాధ్యతలను మళ్లీ నిర్మలమ్మకే ఇచ్చారు. తెలుగు రాష్ట్రాల నుంచి రామ్మోహన్ నాయుడికి పౌరవిమానయాన బాధ్యతలు అప్పగించారు. ప్రధాని మోదీతో పాటు ఆదివారం 71 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. అందులో 30 మంది కేబినెట్ మంత్రులు కాగా.. 36 మంది సహాయ మంత్రులుగా, ఐదుగురు స్వతంత్ర మిగతా 2వ పేజీలో..



పీఎం కిసాన్ నిధి విడుదలపై

## తొలిసంతకం

బాధ్యతలు స్వీకరించిన ప్రధాని మోదీ

స్వాగతించిన కార్యాలయ సిబ్బంది

ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్న ప్రధాని 2

కాళేశ్వరంపై

## విచారణ స్పీడ్

పలువురికి నోటీసులు ఇచ్చిన చంద్ర ఘోష్ కమిటీ

విచారణకు రావాలని నిర్మాణ సంస్థలకు ఆదేశాలు

హైదరాబాద్,జూన్10, క్విక్ టుడే : కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన అవకతవకలపై చంద్ర ఘోష్ కమిటీ విచారణ చేపట్టింది. తాజాగా ఈ విచారణను వేగవంతం చేసింది. ప్రాజెక్ట్‌ను ఇప్పటికే చంద్ర ఘోష్ కమిటీ సందర్శించింది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పలు కీలక విషయాలపై ఈ కమిటీ దృష్టి సారించింది. కమిటీకి ఈ ప్రాజెక్ట్‌పై పలు ఫిర్యాదులు అందడంతో విచారణను ముమ్మరం చేసింది, విచారణకు సంబంధించిన పలు విషయాలనుసోమవారం మీడియాకు కాళేశ్వరం కమిషన్ చీఫ్ చంద్ర ఘోష్ వెల్లడించారు. విచారణ వేగవంతం చేసినట్లు తెలిపారు. సోమవారం 7 మందికి విచారణకు రావాలని నోటీసులు ఇచ్చామని అన్నారు. మంగళవారం 18 మంది విచారణకు రావాలని నోటీసులు ఇచ్చామని చెప్పారు. మొన్నటి వరకు తెలంగాణలో ఎలక్షన్ కోడ్ ఉందని.. అందుకే కొంత ఆలస్యం అవుతుందని అన్నారు. అన్ని విషయాలు రానున్న రోజుల్లో బయటకు వస్తాయని స్పష్టం చేశారు. విచారణకు వచ్చే అధికారులకు నోటీస్ ఇచ్చామన్నారు. ప్రాజెక్ట్ అవకతవకలపై 54 ఫిర్యాదులు వచ్చాయని.. విచారణ ముమ్మరం చేస్తామన్నారు. ఫిర్యాదులో నష్టపరిహారానికి సంబంధించినవి కూడా వచ్చాయని పేర్కొన్నారు. ప్రాజెక్ట్‌కు కట్టిన ఏజెన్సీలను విచారణకు రావాలని నోటీసులు జారీ చేశామని అన్నారు. నిజాలు తెలుసుకునేందుకు అందరి వద్దా ఉన్న సమాచారం తీసుకుంటున్నామని తెలిపారు. జూన్ 30వ తేదీ లోపు విచారణ పూర్తి కాదని.. ఇంకా సమయం పడుతుందని చెప్పారు. విచారణ వేగంగా జరుగుతుందని స్పష్టం చేశారు. అసలు విషయాలు, నిజాలు తెలుసుకోకుండా పూర్తి నివేదిక ఇవ్వలేనని అన్నారు. టెక్నికల్ అంశాల విచారణ పూర్తి అయ్యాక, రెగ్యూలర్, ఆర్థిక, అంశాలపై విచారణ మొదలు అవుతుందన్నారు. ప్రభుత్వం నుంచి రిపోర్టులు అన్ని అందాయని.. వాటి పరిశీలన జరుగుతుందని చంద్ర ఘోష్ పేర్కొన్నారు.

## బీజేపీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు?

హరీష్ నాయకత్వంలో చేరే యోచన!

కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ వ్యాఖ్యల దుమారం

అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవన్న హరీష్



హైదరాబాద్,జూన్10 క్విక్ టుడే : అసలే తెలంగాణ అసెంబ్లీ ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీ, లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మాజీ సీఎం కేసీఆర్‌ను మరింత నిరుగార్చాయి. దాంతో బీఆర్ఎస్ మనుగడపై అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తరువాత రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగు అవుతుందని సైతం కొందరు నేతలు వ్యాఖ్యానించారు. పార్టీని కాపాడేందుకు కేసీఆర్ కొత్త వ్యూహానికి తెరలేపారని, అందులో భాగంగానే సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు బీజేపీలో చేరతారని ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ పార్టీని మిగతా 2వ పేజీలో..



టీడీపీలోకి

## మల్లారెడ్డి?

జోరుగా ఊహాగానాలు ప్రచారం

హైదరాబాద్,జూన్10 క్విక్ టుడే : మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలంగాణ తెలుగుదేశం పార్టీలో చేరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. తన ముఖ్య అనుచరులతో గత రెండు రోజులుగా మల్లారెడ్డి సమావేశం నిర్వహిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. తిరిగి సొంతగూటికి చేరే ఆలోచనలో మల్లారెడ్డి ఉన్నట్లు సమాచారం. 2014 వరకు మల్లారెడ్డి టీటీడీపీలో ఉన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరి మంత్రిగా పనిచేశారు. మల్లారెడ్డి సంస్థల చైర్మన్‌గా ఆయన మిగతా 2వ పేజీలో..

ఏకోపాధ్యాయ పాఠశాలలు

# మూసేయం

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటకు ప్రోత్సాహం

2వేల కోట్లతో ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ

మెగా డిఎస్సీతో టీచర్ల నియామక ప్రక్రియ

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను ప్రోత్సహించాలి

ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాల నుంచి వచ్చినవారే

టెన్త్‌లో పది గ్రేడ్ సాధించిన పిల్లకు సన్మానం

వందేమాతరం ఫౌండేషన్ కృషిని అభినందించిన సిఎం రేవంత్




హైదరాబాద్,జూన్10, క్విక్ టుడే : ప్రతీ గ్రామం, ప్రతీ తండాకు విద్యను అందించేలా తమ ప్రభుత్వం ముందుకెళ్తుందని ఉద్ఘాటించారు. శిథిలావస్థకు చేరిన అన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాలను పునర్నిర్మించేందుకు రూ.2వేల కోట్లతో పనులు ప్రారంభించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. విద్యార్థులను బడిలో చేర్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం నిర్వహిస్తోందని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించామని తెలిపారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులు రావట్లేదని సింగిల్ టీచర్ ఉన్న పాఠశాలలను మూసివేయొద్దని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సర్కార్ పాఠశాలలను సరిగా పట్టించుకోలేదని.. విద్యార్థులు తీవ్ర మిగతా 2వ పేజీలో..

## తలసాని ఇంట్లో విషాదం

### అనారోగ్యంతో సోదరుడు శంకర్ యాదవ్ మృతి



హైదరాబాద్,జూన్10 క్విక్ టుడే : మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంట్లో విషాదం నెలకొంది. తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు తలసాని శంకర్ యాదవ్ సోమవారం ఉదయం మృతి చెందారు. శంకర్ యాదవ్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆరోజు తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, తలసాని శంకర్ యాదవ్ మరణం పట్ల బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బోయిన్ పల్లి మార్కెట్ అధ్యక్షుడిగా శంకర్ యాదవ్ కూడా పని చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధువులు, స్నేహితులు ఆయనను పరామర్శిస్తున్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీలో కీలక నేత. సనత్ నగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. గతంలో బిఆర్ఏ పార్టీలో రెండుసార్లు మంత్రిగా పనిచేశారు. 2014లో కెసిఆర్ తొలి మంత్రివర్గంలో పశు సంవర్ధక, మత్స్యశాఖ, డెయిరీ డెవలప్‌మెంట్, సినిమాటోగ్రఫీ శాఖల బాధ్యతలు నిర్వర్తించారు. రెండో మంత్రివర్గంలో మంత్రిగా కూడా పనిచేశారు. శ్రీనివాస్ యాదవ్ స్వర్ణను వివాహం చేసుకున్నారు. వీరికి కుమారుడు తలసాని సాయి కిరణ్ యాదవ్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గతంలో బోయిన్ పల్లి మార్కెట్ అధ్యక్షుడిగా తలసాని శంకర్ యాదవ్ పనిచేశారు.

మోడీ ప్రమాణం రోజే

## ఉగ్రదాడి

మరోమారు ఉగ్రవాదుల కవ్వింపు చర్యలు

రంగంలోకి దిగిన ఎన్ఐఏ

న్యూఢిల్లీ, జూన్10 యాత్రికులే లక్ష్యంగా జమ్మూ కశ్మీర్‌లో పర్యాటక బస్సుపై ఉగ్రవాదులు దాడి జరిపిన క్రమంలో ఎన్ఐఎ రంగంఓలకి దిగింది. కొత్త ప్రభుత్వం కోలువు దీరిన వేళ పాక్ ఉగ్రవాదులు మరోమారు కవ్వింపు చర్యలకు దిగారు. ఈ దారుణానికి పాల్పడింది తామేనంటూ పాకిస్థాన్ లష్కరే తొయిబాకు చెందిన ది



రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) ప్రకటించుకుంది. అంతేకాకుండా ఇటువంటి మరిన్ని దాడులకు పాల్పడతామని హెచ్చరించింది. ప్రధానమంత్రిగా మూడోసారి మోదీ ప్రమాణ స్వీకారం చేసే రోజే ఈ దాడి జరగడం గమనార్హం. శివఖోరి ఆలయం నుంచి కట్రాలోని మాతా వైష్ణోదేవీ ఆలయానికి వెళ్తోన్న బస్సుపై ఉగ్రవాదులు ఆదివారం మెరుపుదాడి చేశారు. డ్రైవర్‌కు బు÷-లలెట్ తాకడంతో వాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 9 మంది మరణించగా.. 33 మంది మిగతా 2వ పేజీలో..

## చురుకుగా నైరుతి

రాష్ట్రంలో విస్తరించిన రుతుపవనాలు

పలు జిల్లాల్లో రానున్న రోజుల్లో వర్షాలు



హైదాబాద్,జూన్ 10, క్విక్ టుడే : తెలంగాణలోని పలు ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఉత్తర అరేబియా సముద్రం, మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాల్లో రుతుపవనాలు విస్తరించనున్నాయి. నాసిక్, నిజామాబాద్, సుకుమా, విజయనగరం, ఇస్లాంపూర్ వరకు విస్తరించనున్నాయి రుతుపవనాలు. నైరుతి రుతుపవనాల విస్తరణ నేపథ్యంలో మిగతా 2వ పేజీలో..

## పీఎం కిసాన్ నిధి విడుదలపై
# తొలిసంతకం

బాధ్యతలు స్వీకరించిన ప్రధాని మోడీ
స్వాగతించిన కార్యాలయ సిబ్బంది
ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్న ప్రధాని

న్యూఢిల్లీ,జూన్10(ఆర్ఎన్ఎ): భారత ప్రధానిగా నరేంద్రమోదీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. దిల్లీలోని సౌత్‌బ్లాక్‌లోని పీఎంఓ కార్యాలయంలో మూడో దఫా తన విధుల్ని మొదలుపెట్టేశారు. ఈ సందర్భంగా రైతులకే తొలి ప్రాధాన్యం ఇచ్చారు. పీఎం కిసాన్ నిధి విడుదల దస్త్రంపై తొలిసంతకం చేశారు. దీంతో 9.3 కోట్లమంది రైతులకు రూ.20వేల కోట్ల ఆర్థిక సహాయం అందుతుంది. మా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం వారి సంక్షేమానికి సంబంధించినదే కావడం విశేషం. రాబోయే రోజుల్లో వ్యవసాయరంగానికి, కర్షకుల సంక్షేమంపై మా ప్రభుత్వం మరింత దృష్టి సారించనుందని సంతకం చేసిన తర్వాత మోదీ వెల్లడించారు. ఇదిలా ఉంటే.. ఈరోజు మోదీ క్యాబినెట్ తొలి సమావేశం జరగనుంది. పార్లమెంట్ సమావేశాలను ఏర్పాటు చేయాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్మును అభ్యర్థించనుంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ జరగబోయే సమావేశాల ప్రారంభం రోజున రెండు సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తారు. ఈ ప్రభుత్వ దార్శనికత, ప్రాధాన్యతలను పేర్కొంటారు. 2014, 2019 ఎన్నికల్లో విజయం తర్వాత రెండుసార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ.. తాజా ఎన్నికల్లో కూటమి విజయదుందుభితో వరసగా మూడోసారి పీఠమెక్కిన ఘనత సాధించారు. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత దేశంలో వరసగా మూడోసారి ప్రధాని అయిన ఘనతను సొంతం చేసుకున్నారు. తాజా కేంద్ర సర్కార్ 71 మంది మంత్రులతో కొలువుదీరింది. అందులో 30 మంది క్యాబినెట్ మంత్రులుగా ఉన్నారు.భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోదీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని పార్లమెంట్ సౌత్ బ్లాక్‌లోని ప్రధాని కార్యాలయంలో ఆయన మూడోసారి తన విధుల్ని నిర్వర్తించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా పీఎంవోలోని ఉద్యోగులు, సిబ్బంది ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. వారందరికీ అభివాదం చేస్తూ ఆయన ముందుకు సాగారు. రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం సాయంత్రం ఆయన మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. మోదీతో పాటు 71 మంది కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ క్రమంలో పీఎం కిసాన్ నిధి 17వ విడత నిధుల విడుదల దస్త్రంపై తొలి సంతకం చేశారు. దీంతో 9.30 కోట్ల మంది రైతులకు రూ.20 వేల కోట్ల ఆర్థిక సాయం అందుతుంది. తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన అన్నారు. 'రాబోయే కాలంలో రైతులు, వ్యవసాయ రంగానికి మరింత కృషి చేస్తాం. మాది కిసాన్ కళ్యాణ్‌కు పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం.. అందువల్ల బాధ్యతలు స్వీకరించిన తర్వాత సంతకం చేసిన మొదటి౹÷ల్ రైతు సంక్షేమానికి సంబంధించినది కావడం సముచితం.' అని ప్రధాని పేర్కొన్నారు.

# 3కోట్ల ఇళ్ల నిర్మాణం

### ప్రధానమంత్రి ఆవాస్ యోజనతో పేదలకు లబ్ధి

### తొలి కేబినెట్‌లో మోడీ నిర్ణయం

న్యూఢిల్లీ,జూన్10 : కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ ప్రభుత్వం పేదల కోసం 3 కోట్ల ఇళ్లను నిర్మించనున్నది. ప్రధాని మోదీ నివాసంలో సోమవారం సాయంత్రం జరిగిన తొలి కేబినెట్ సమావేశంలో ఈ మేరకు తొలి నిర్ణయం తీసుకున్నది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గ్రామీణ, పట్టణాల్లో మరో మూడు కోట్ల గృహాల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. 'అర్హత ఉన్న కుటుంబాల సంఖ్య పెరిగిన నేపథ్యంలో గృహ అవసరాలను తీర్చడానికి గ్రామీణ, పట్టణ కుటుంబాలకు మూడు కోట్ల అదనపు ఇళ్ల నిర్మాణం కోసం సహాయం అందించాలని ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు' అని అధికారులు తెలిపారు.కాగా, 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం 2015-16 నుంచి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని అమలు చేస్తుంది. అర్హులైన గ్రామీణ, పట్టణ ప్రజలకు గృహాల నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందిస్తోంది. గత పదేళ్లలో ఈ పథకం కింద పేద కుటుంబాల కోసం 4.21 కోట్ల గృహాలను నిర్మించారు.

# సోనియా కుటుంబంతో హసీనా భేటీ

మొదటి పేజీ తరువాయి..

గుర్తు చేసుకున్నారు. శనివారం ఢిల్లీకి చేరుకున్న షేక్ హసీనా ఆదివారం జరిగిన ప్రధాని మోదీ, ఆయన మంత్రివర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. అయితే హసీనా, గాంధీ కుటుంబానికి మధ్య ఏళ్లుగా అనుబంధం ఉంది. షేక్ హసీనా తండ్రి, బంగ్లాదేశ్ వ్యవస్థాపక నేత షేక్ ముజిబుర్ రెహమాన్, అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీతో సత్సంబంధాలు కలిగి ఉండేవారు. 1971లో బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో ఇందిరా గాంధీ కీలక పాత్ర పోషించారు. పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్‌ను విముక్తి చేశారు. ఆ దేశ స్వాతంత్ర్యానికి మద్దతు ఇవ్వడంతో అప్పటి నుంచి ఇందిరా కుటుంబంతో వారికి సత్సంబంధాలు ఏర్పడ్డాయి.

# టీడీపీలోకి మల్లారెడ్డి?

మొదటి పేజీ తరువాయి..

కొనసాగుతున్నారు. ఏపీలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో తెలంగాణలో ఆ పార్టీకి జోష్ వస్తుందని మల్లారెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. తనపై కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి దాడులు తగ్గాలంటే అధికారంలో ఉన్న పార్టీలో చేరుతానని తన అనుచరులతో మల్లారెడ్డి చెబుతున్నట్లు తెలుస్తోంది.టీటీడీపీ అధ్యక్ష పదవి ఖాళీగా ఉండటంతో మల్లారెడ్డి ఈ పదవీపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుతోనూ ఆయనకు మంచి సంబంధాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. చంద్రబాబుతో ఉన్న పరిచయాలతో ఆయన టీటీడీపీలోకి వెళ్లనున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

# చురుకుగా నైరుతి

మొదటి పేజీ తరువాయి..

తెలంగాణలో రానున్న మూడు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురు గాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నల్లగొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. దీంతో మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది. ఇక రానున్న ఐదు రోజుల పాటు ఈ రాష్ట్రాల్లోఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే.. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నందున రెండు రోజుల పాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో.. రుతుపవనాలు వేగంగా విస్తరించడం, ఉపరితల ఆవర్తనం కారణంగా తెలంగాణ ప్రభుత్వం పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. తెలంగాణలోని రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ నాగర్ కర్నూల్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల, హైదరాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉంది. ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కాగా.. హైదరాబాద్‌లో మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. అత్యవసర పరిస్థితుల్లో జీహెచ్ఎంసీని 040-21111111, 9001136675 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఇక ఏపీలో కూడా కొన్నిచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ.. రుతుపవనాల ప్రభావంతో రాయలసీమలో వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా రెండు రాష్ట్రాల్లోనూ ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఇక తెలంగాణలో పగటిపూట 27 నుంచి 36 డిగ్రీల సెల్సియస్ నమోద వుతుంది. ఏపీలో 27 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ నమోదవుతోంది. తెలంగాణలో సోమ, మంగళవారాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్గాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉంది.

# ఏకోపాధ్యాయ పాఠశాలలు మూసేయం

మొదటి పేజీ తరువాయి..

ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం మౌలిక వసతులపై దృష్టి కేంద్రీకరించకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వానికి భేషజాలు లేవు.. ఎవరైనా సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తే బాగుండేదన్నారు. వందేమాతరం ఫౌండేషన్ ఇలాంటి మంచి కార్యక్రమం ద్వారా తమ బాధ్యతను గుర్తు చేసిందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలతో పోటీ పడి సర్కార్ పాఠశాలల విద్యార్థులు రాణించడం ప్రభుత్వానికి గర్వకారణమని అభినందించారు. కార్పొరేట్ పాఠశాలలతో ప్రభుత్వ విద్యార్థులు పోటీపడటం గౌరవాన్ని మరింత పెంచిందని ఉద్ఘాటించారు. విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. 90శాతం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రభుత్వ పాఠాశాలల్లో చదివినవారేనని గుర్తుచేశారు. తనతో సహా ప్రముఖ రాజకీయ నాయకులంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారేనని అన్నారు. గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని అమలు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని అన్నారు. రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా తల్లిదండ్రులకు పిల్లల సంబంధాలు బలహీనపడుతున్నాయని ఒక స్టడీ రిపోర్ట్ వచ్చిందని తెలిపారు. గ్రామాల్లో ఉండే పాఠశాలలపై నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరించారు. విద్య మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యపై పెట్టుబడి పెడితే సమాజానికి లాభాన్ని చేకూరుస్తుందన్నారు. త్వరలో విద్య, వ్యవసాయ కమిషన్లను ఏర్పాటు చేసి నిరంతరం సమస్యలను పరిష్కరించే వెసులుబాటు కల్పించబోతున్నామని చెప్పారు. 10/10 వచ్చిన విద్యార్థుల అడ్మిషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. ఇంటర్మీడియట్‌లోనూ స్టేట్ ర్యాంకులు సాధించి భవిష్యత్‌లో రాణించాలని




ఆకాంక్షిస్తున్నానని అన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఉందని.. ప్రజా పాలనపై నమ్మకం కలిగించేలా ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో చదివి పదోతరగతిలో 10/10 జీపీఏస్ సాధించిన విద్యార్థులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిభాపురస్కారాలు అందజేశారు. రవీంద్రభారతిలో విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వందేమాతరం ఫౌండేషన్‌ను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిపై ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. కొంత కాలంగా ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమవుతున్నాయి. స్కూళ్లలో టీచర్లు లేరని విద్యార్థులు రావట్లేదు.. విద్యార్థుల్లేరని బడులు మూసివేస్తున్నారు. ఇది కోడి ముందా, గుడ్డు ముందా అన్నట్లుగా తయారైంది. ప్రభుత్వం టీచర్లను పెట్టకపోతే.. విద్యార్థులు రారు.. విద్యార్థులు రావడం లేదనే నెపంతో సింగిల్ టీచర్ పాఠశాలలన్నింటినీ మూసివేసే పరిస్థితి కొనసాగింది. కొన్ని బడుల్లో విద్యార్థుల కన్నా టీచర్ల సంఖ్యే ఎక్కువగా ఉన్న పరిస్థితి. ఇలాంటి పరిస్థితులన్నింటినీ దృష్టిలో ఉంచుకొనే తక్షణమే 11వేల పైచీలుకు పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. సింగిల్ టీచర్ బడుల్ని మూసేయడానికి వీల్లేదని, తండాలు, గూడేల్లో, మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ బడులను నిర్వహించడం ద్వారా పేదలు, దళితులు, గిరిజనులకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం' అన్నారు.
వందేమాతరం ఫౌండేషన్‌కు అభినందనలు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్ని ప్రోత్సహించడం అభినందనీయం. ప్రభుత్వ బడుల్లో టాపర్లను నిజానికి ప్రభుత్వమే సన్మానించాలి. మట్టిలో మాణిక్యాలుగా రాణించిన విద్యార్థులు ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్నారు. ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ.80వేలు ఖర్చుపెడుతోంది. ప్రభుత్వం పెట్టే ఖర్చులో అధికశాతం టీచర్ల వేతనాలకే పోతోంది. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా తల్లిదండ్రుల్లో ప్రభుత్వ బడులపై అవగాహన కల్పించాలి. పిల్లలను చేర్పించకపోతే.. పాఠశాల మూతబడుతుందని తల్లిదండ్రులకు చెప్పాలి. ప్రభుత్వ పాఠశాలలో చదివిన నాకు వాటి విలువ బాగా తెలుసు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగించాం. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా వారికే ఇచ్చి నిధులు గ్రీన్ ఛానెల్ ద్వారా విడుదల చేయాలని ఆర్థికశాఖను ఆదేశించాం. రూ.2వేల కోట్లు.. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ బడులను బాగు చేసేందుకు కేటాయించాం అన్నారు. 'ప్రతి విద్యార్థికీ అమ్మఒడే తొలి పాఠశాల. రెసిడెన్షియల్ స్కూళ్లలో చిన్న చిన్న పిల్లల్ని చేర్పించడం ద్వారా వారిని అమ్మఒడికి దూరం చేస్తున్నారు. దీనివల్ల తల్లిదండ్రులు, పిల్లల మధ్య సంబంధబాంధవ్యాలు బలహీనపడుతున్నాయని ఒక నివేదిక తెలిపింది. ఇదో సామాజిక సమస్యగా మారే ప్రమాదం ఉంది. గతంలో ఒకే సిలబస్‌ను ఏళ్ల తరబడి అమలు చేసేవారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మార్చలేదు. ఇకపై విద్యా కమిషన్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సిలబస్ మారుస్తాం. విలువైన సూచనలు ఎవరు చేసినా తప్పక పాటిస్తాం. ఇప్పుడు 10/10 జీపీఎస్ వచ్చిన విద్యార్థులు మళ్లీ ఇంటర్‌లోనూ బాగా రాణించాలి. ప్రతి ఒక్కరూ డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నా అని సీఎం రేవంత్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, టీజీఆర్టీసీ ఎండీ సజ్జనార్, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, విద్యాశాఖ కమిషనర్ దేవసేన, వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులు రవీందర్‌తో పాటు విద్యార్థులు హాజరయ్యారు.

# బీజేపీకే కీలక శాఖలు

మొదటి పేజీ తరువాయి..

మంత్రులు ఉన్నారు. వీరికి తాజాగా కేటాయింపులు జరిపారు. తర మంత్రుల శాఖలు ఇలావున్నాయి. రాజ్‌నాథ్ సింగ్ (భాజపా)- రక్షణ శాఖ, అమిత్ షా (భాజపా)- హోంమంత్రిత్వ శాఖ, నితిన్ గడ్కరీ (భాజపా)- రోడ్లు, రహదారులు, జగత్ ప్రకాశ్ నడ్డా (భాజపా)- ఆరోగ్యశాఖ, శివరాజ్ సింగ్ చౌహాన్ (భాజపా)- వ్యవసాయం, రైతు సంక్షేమం, నిర్మలా సీతారామన్ (భాజపా)- ఆర్థికశాఖ, సుబ్రహ్మణ్యం జైశంకర్ (భాజపా)- విదేశీ వ్యవహారాలు, మనోహర్ లాల్ ఖట్టర్ (కొత్త) (భాజపా)- విద్యుత్, గృహనిర్మాణశాఖ, హెచ్.డి. కుమారస్వామి (కొత్త) (జేడీఎస్)- భారీ పరిశ్రమలు, ఉక్కు, పీయూష్ వేద్ ప్రకాశ్ గోయల్ (భాజపా)- కామర్స్ అండ్ ఇండస్ట్రీస్, ధర్మేంద్ర ప్రధాన్ (భాజపా) - విద్యాశాఖ, జీతన్ రామ్ మాంఝి (హెచ్ఏఎం) -వంటి శాఖలను కేటాయించారు. కిషన్ రెడ్డికి బొగ్గుగనుల శ్రాఖను కేటాయించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి - బండి సంజయ్,గనుల శాఖ - కిషన్ రెడ్డి, రోడ్డు రవాణా శాఖ సహాయమంత్రులు - అజయ్ టమ్టా, హర్ష్ మల్హోత్రా, గృహ నిర్మాణ శాఖ, పట్టణాభివృద్ధి - నమోహర్ లాల్ ఖట్టర్, పెట్రోలియం శాఖ - హర్దీప్ సింగ్ పూరి, రైల్వే, సమాచార, ప్రసార శాఖ - అశ్వినీ వైష్ణవ్, వాణిజ్యం - పీయూష్ గోయల్,పౌర విమానాయన శాఖ - రామ్మోహన్ నాయుడు, గజేంద్ర షెకావత్-సాంస్కృతిక పర్యాటక శాఖ, భూపేంద్ర యాదవ్- పర్యావరణ శాఖ,క్రీడలు- చిరాగ్ పాశ్వాన్, కిరణ్ రిజుజు- పార్లమెంటరీ వ్యవహారాలు, మన్‌సుఖ్ మాండవీయా - కార్మిక శాఖ, క్రీడలు భూపేందర్ యాదవ్ - పర్యావరణ శాఖ,సీఆర్ పాటిల్ - జల్ శక్తి శాఖ లను కేటాయించారు.

# బీజేపీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు?

మొదటి పేజీ తరువాయి..

కాపాడుకునేందుకు కేసీఆర్ తన మేనల్లుడు హరీష్ రావును బీజేపీలోకి పంపుతున్నారని కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి ఆరోపించారు. వరుస ఓటములతో కేసీఆర్ ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. పార్టీని కాపాడుకునేందుకు కొత్త కుట్రలకు తెరలేపారని, అందులో భాగంగానే హరీష్ రావును బీజేపీలోకి పంపుతున్నారని వ్యాఖ్యానించారు. నువ్వు కొట్టినట్టు చెయ్యి.. నేను తిట్టినట్టు చేస్తా అనే మీ ఎత్తుగడలు అర్థం కాక ఎమ్మెల్యేలు ఆగం అవుతున్నా రంటూ సామ రామ్మోహన్ రెడ్డి చేసిన ట్వీట్ దుమారం రేపుతోంది. అసలే కుమార్తె కవిత ఢిల్లీలో జైల్లో ఉందని, మరోవైపు పార్టీని, ఆస్తుల్ని రక్షించుకునేందుకు, అల్లుడు హరీష్ రావు భుజంపై తుపాకీ పెట్టి కాల్చేందుకు కేసీఆర్ చేసిన కుట్రను రాష్ట్ర ప్రజలు గమనించారని చెప్పారు. బీజేపీలో హరీష్ రావు చేరిక అని కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారాయి. బీఆర్ఎస్ పార్టీ నేతలు అధికార కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ÷ఖజేపీలో చేరుతున్నట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై ంఃఖ ఆ౹బజీప మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావును వివరణ కోరింది. తనపై దురుద్దేశంతోనే కొందరు ఇలాంటి తప్పుడు వార్తలను వ్యాప్తి చేస్తున్నారని.. ఇలాంటి తప్పుడు ప్రచారానికి పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. తాను క్రమశిక్షణ కలిగిన బీఆర్ఎస్ సైనికుడినని, కేసీఆర్ నాయకత్వంలో పార్టీ కార్యకర్తగానే పని చేస్తానని చెప్పారు. గెలుపు ఓటములు సహజం అని ప్రజా తీర్పుకు అనుగుణంగా పని చేస్తామన్నారు. ప్రజలు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించడమే తన ప్రథమ కర్తవ్యమన్నారు. కానీ పార్టీ మారుతున్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తే సహించేంది లేదని హెచ్చరించారు.

# మోడీ ప్రమాణం రోజే ఉగ్రదాడి

మొదటి పేజీ తరువాయి..

గాయపడ్డారు. డ్రైవర్‌తో సహా కండక్టర్ కూడా మరణించినట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రాణాలతో బయటపడిన బాధితులు ఆ భయానక క్షణాలను గుర్తుచేసుకున్నారు. ముఖాలకు మాస్కులు పెట్టుకొని ఉన్న ఆరు లేదా ఏడుగురు ఉగ్రవాదులు బస్సుపై కాల్పులకు తెగబడ్డారు. తొలుత అన్ని వైపులా కాల్పులు జరిపిన ముష్కరులు.. బస్సు లోయలో పడగానే అటుగా వచ్చి మళ్లీ కాల్పులు కొనసాగించారు. ఆ సమయంలో తాము చనిపోయినట్లు నమ్మించేందుకు మౌనంగా ఉండిపోయాం. ఎలాగైనా ఇంటికి తిరిగి వెళ్లడమే ముఖ్యమని అనుకున్నాం. ఓ పది, పదిహేను నిమిషాల తర్వాత స్థానికులు, పోలీసులు వచ్చి మమ్మల్ని కాపాడారు' అని ప్రాణాలతో బయటపడిన పలువురు బాధితులు మీడియాకు వెల్లడించారు. పాకిస్థాన్ ఉగ్రవాదులు ఈ దాడులకు పాల్పడినట్లు పేర్కొన్న నేపథ్యంలో రంగంలోకి దిగిన ఎన్ఐఏ.. స్థానిక పోలీసులతో కలిసి దర్యాప్తు మొదలుపెట్టినట్లు సమాచారం. మరోవైపు హంతకుల వేట కోసం ఆర్మీ, సీఆర్పీఎఫ్, స్థానిక పోలీసులు కలిసి కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. డ్రోన్లతోనూ పరిసర ప్రాంతాల్లో గాలిస్తున్నాయి. రియాసీ, ఉధంపుర్, పూంచ్, రాజౌరీ ప్రాంతాల్లోనే ఈ ఉగ్రమూకలు తలదాచుకున్నట్లు భావిస్తున్నారు.






# తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేదే లేదు

### బిక్కేరు వాగు నుంచి ఇసుక బంద్ చేయడంతోనే ఎమ్మెల్యేపై ఆరోపణలు



నల్లగొండ జిల్లా ప్రతినిధి.జూన్ 10. (క్విక్ టుడే ) : తుంగతుర్తి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు కు రోజురోజుకు పెరుగుతున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక కొంతమంది కాంగ్రెస్ పార్టీలో ఉండి కోవర్టు గా బిఆర్ఎస్ పార్టీకి పనిచేస్తున్న వ్యక్తులు ఎమ్మెల్యేపై అసత్యమైన ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల గోపీనాథ్ విమర్శించారు. సోమవారం గోపీనాథ్ మీడియా తో మాట్లాడుతూ శాలిగౌరారం మండల పరిధిలోని వంగమర్తి, ఇటుకుల పాడు మూసి వాగు నుండి ప్రభుత్వం అనుమతితోనే యాదాద్రి థర్మల్ ప్లాంట్, ఖమ్మం మున్నేరు వాగ్ సేఫ్టీ వాల్ నిర్మాణానికి కావలసిన ఇసుకను తుంగతుర్తి నియోజకవర్గం నుంచి ఇసుక తరలి వెళ్తున్నట్లు స్వయంగా జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన కు మీడియా ఎంముఖంగా ఎమ్మెల్యే సామేలు ఫోన్లో మాట్లాడగా వివరణ ఇచ్చారని అన్నారు. కొంతమంది స్వయ ప్రయోజనాల కోసం ఎమ్మెల్యే పై దుష్ప్రచారానికి పూనుకున్న వ్యక్తుల పట్ల ప్రజలు అన్ని కోణంలో గమణిస్తున్నారన్నారు. దళిత ఎమ్మెల్యేను చూసి ఓర్వలేక కుట్ర చేస్తున్నారని తుంగతుర్తి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఉద్యమకారులు ఎమ్మెల్యే మందుల సామేలు వెంటనే ఉన్నారని, అందుకు నిదర్శనం నాడు జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి 70 వేలకు పైగా కాంగ్రెస్ అభ్యర్థికి మెజార్టీ తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే మందుల సామేలు కు దక్కుతుందన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీగా గెలవడం ఎమ్మెల్యే కు ఇష్టం లేదని చెప్పే దద్దమ్మలకు, రాజకీయాల పట్ల అవగాహన లేక అడ్డగూడూరు,మోత్కూర్, తిరుమలగిరి మండలాల పరిధిలోని బిక్కేరు వాగు నుంచి ఇసుక బంధు చేయడంతో వారి ఇసుక అక్రమ దందకు గండి కొట్టడంతోనే ఎమ్మెల్యే పై అసత్యమైన ఆరోపణలు చేస్తున్నారు తప్ప మరొకటి లేదనేది ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉంది అన్నారు. అసత్య ప్రచారాలకు తాటాకు చప్పుళ్ళు కు భయ పడేది లేదని, ప్రజలకు అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ఎమ్మెల్యే మందుల సామేలు ముందుకు వెళ్లడమే లక్ష్యమన్నారు.

## బొట్ల రవి సామ్రాట్‌కు బర్త్ డే విషెస్ తెలిపిన ఎమ్మెల్యే జీఎస్సార్



భూపాలపల్లి, క్విక్ టుడే : ఈరోజు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత, కొత్తపల్లిగోరి మండలం దామరంచపల్లి ఎంపీటీసీ సభ్యులు బొట్ల కవిత - రవి సామ్రాట్ జన్మదినం సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులను సోమవారం భూపాలపల్లిలోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో తీసుకున్నారు. అనంతరం రవి సామ్రాట్ కు ఎమ్మెల్యే జీఎస్సార్ బర్త్ డే విషెస్ తెలిపి స్వీటు తినిపించి, శాలువా కప్పి సన్మానం చేశారు. వారి వెంట పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కి శుభాకాంక్షలు

### మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



నల్లగొండ జిల్లా ప్రతినిధి.జూన్ 10. (క్విక్ టుడే) : కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన బండి సంజయ్ కి, హుజూర్ నగర్ మాజీ శాసనసభ్యులు, బీజేపీ రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు . మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు ఆరూరి రమేష్ తదితరులు ఉన్నారు.

## సిరికొండ పరామర్శ



శాయంపేట, క్విక్ టుడే : శాయంపేట గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు పోడిశెట్టికి మాతృ వియోగం జరిగింది. దీంతో తెలంగాణ రాష్ట్ర తొలి శాసన సభాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి సోమవారం ఆమె పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

# చినుకు పడితే చిత్తడే

### వర్షానికి చెరువుగా పోస్ట్ ఆఫీస్ ఏరియా
### విద్యానగర్ కాలనీలో నిలిచిపోతున్న వరద నీరు
### ప్రతి ఏడాది ఇదే తంతు.. పరిష్కారం కాని వైనం
### మున్సిపాలిటీకి పట్టదు పంచాయతీకి గిట్టదు





భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూన్ 9(క్విక్ టుడే) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రతి ఏడాది వర్షాకాలంలో కొన్ని ప్రాంతాలలో వరద నీరు నిలిచిపోయి ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తున్న పరిస్థితి నెలకొంది. వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో మూడు రోజుల కిందట జిల్లా కేంద్రంలో కురిసిన భారీ వర్షానికి పోస్ట్ ఆఫీస్ విద్యానగర్ కాలనీ ప్రధాన రహదారులపై భారీగా వరద నీరు నిలిచిపోయిన కారణంగా వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన విషయం అందరికి తెలిసిందే. ఈ ప్రాంతాలలో సైడ్ కాలువలు సరిగ్గా లేని కారణంగానే వరద నీరు నిలిచిపోయే సమస్య వస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ సమస్య అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇట్టి మున్సిపాలిటీకి పట్టడం లేదని అటు పంచాయతీ వారికి గిట్టడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడెం బస్ స్టేషన్ నుండి విజయవాడ వెళ్లే జాతీయ రహదారి మధ్యలో ఉన్న సెయింట్ మేరీ హైస్కూల్ వద్ద వరద నీరు నిలిచిపోతుంది. ఇక్కడ నెలకొన్న సమస్యను తక్షణమే అధికారులు పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తగూడెం కొత్తగూడెం నుండి ఖమ్మం వెళ్లే జాతీయ రహదారి పై వరద నీరు నిలిచిపోతున్న కారణంగా రాకపోకలకు ఇబ్బందిగా మారుతుందని వాహనదారులు అసహన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ నెలకొన్న సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# కృషి, పట్టుదల.. క్రమ శిక్షణతోనే ఉన్నత స్థానం

### సమాచార హక్కు చట్టం మాజీ ప్రధాన కమిషనర్ డా?వర్రె వెంకటేశ్వర్లు యాదవ్



నల్లగొండ జిల్లా ప్రతినిధి.జూన్ 10. (క్విక్ టుడే ) : చేపట్టిన పని పట్ల అంకితభావం, సాధించాలనే పట్టుదల, సాధించే క్రమంలో క్రమశిక్షణే ఏ వ్యక్తిని అయినా ఉన్నతస్థానంలో నిలబెడుతుందని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ డా?వర్రె వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని జిల్లా యాదవ సంఘ భవనంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా యాదవ సమన్వయ సమితి కన్వీనర్, యాదవ ఉద్యోగుల సంఘం గౌరవ సలహాదారులు, జిల్లా యాదవ భవన ట్రస్టు కార్యదర్శి, రిటైర్డ్ ప్రిన్సిపల్ పల్లెబోయిన కాశీరాములు యాదవ్ - చంద్రకళ దంపతుల 50వ వివాహ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెబోయిన కాశీరాములు యాదవ్ లెక్చరర్ గా, ప్రిన్సిపల్ గా, సమాజ సేవకునిగా ఎంతో అంకితభావంతో పని చేసి ఎంతోమందికి స్ఫూర్తిదాతగా నిలిచారని అన్నారు. కుటుంబంతో పాటు సమాజ సేవకూ సమయాన్ని కేటాయిస్తూ ముఖ్యంగా జిల్లాలో యాదవ సమాజం బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో జిల్లా యాదవ సంఘ భవన నిర్మాణానికి ఆయన కృషియే కారణమని అన్నారు. తాను విద్యార్థి దశ నుండే వారి సలహాలు సూచనలు తీసుకొనేవాడినని, వారి స్ఫూర్తితోనే తాను రాష్ట్ర ఆర్టీఐ ప్రధాన కమీషనర్ పదవి చేపట్టానని అన్నారు. కాశీరాములు యాదవ్ ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతిఒక్కరూ సామాజిక సేవా దృక్పథాన్ని అలవరచుకోవాలని అన్నారు. కాశీరాములు యాదవ్ ఆయురారోగ్యాలతో మరిన్ని వివాహ వార్షికోత్సవాలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు తరాల పరమేశ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కవి, రచయిత, అసోసియేట్ ప్రొఫెసర్ డా?బెల్లి యాదయ్య , విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లొడంగి గోవర్ధన్ యాదవ్, బీజేపీ నాయకులు పిల్లి రామరాజు యాదవ్, యువజన సంఘం అధ్యక్షులు గంగుల చందువంశీ యాదవ్, వంగూరు నారాయణ యాదవ్, గుండెబోయిన లింగయ్య యాదవ్, డా?రవిప్రకాష్ యాదవ్, డా?శరత్ బాబు, పల్లెబోయిన శ్యాంసుందర్ యాదవ్, సూర్యనారాయణ యాదవ్, ఎల్వీ యాదవ్, డా?పద్మ, బెల్లి అంజనేయులు యాదవ్, సర్నాల వెంకన్న యాదవ్, కొలగాని పర్వతాలు యాదవ్, అల్లి బయ్యన్న యాదవ్, వసంత సత్యనారాయణ పిళ్లే యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, డా?జనువాడ రామస్వామి, వై.రాధాకిషన్, గుండెబోయిన జానయ్య యాదవ్, గుడిపాటి కోటయ్య యాదవ్, మండలి రవికుమార్ యాదవ్, గొడ్డేటి నరసింహా యాదవ్, రామచంద్రు యాదవ్, దాసరి సాయి యాదవ్, చిన్నాల జానయ్య యాదవ్, అల్లి సుభాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పెందోటకు విశ్వకర్మ లెజెండ్రీ అవార్డు

### అభినందించిన విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ
### సేవకు నిలువెత్తున సాక్ష్యం.. పెందోట సోము







నల్లగొండ జిల్లా ప్రతినిధి.జూన్ 10. (క్విక్ టుడే ) : విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ హైదరాబాద్ ఎనిమిదో వార్షికోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో సంబంధించి విశ్వకర్మ లెజెండ్రీ అవార్డ్స్ ను 2024 గాను నార్కెట్పల్లి చెందిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ వ్యవస్థాపకులు విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సోము కు లెజెండ్రీ అవార్డ్స్ ను పద్మశ్రీ పురస్కార గ్రహీత శ్రీ వేలు ఆనందాచారి చేతుల మీదుగా పురస్కారం ప్రదానం చేశారు. పెందోటు సోము కు అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ ఆధ్వర్యంలో బంకెట్ హాల్ నందు అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు.ఈ అభినందన సభ కు ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగార్జున డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ తండు కృష్ణ కౌడిన్య మాట్లాడుతూ పెందోట సోము సేవారంగంలో నిలువెత్తున సాక్ష్యం అని ఆయన సేవకు నిదర్శనంగా లెజెండ్రీ అవార్డు రావడం పట్ల అభినందనలు తెలిపారు.తనతో గత 25 సంవత్సరాలుగా సాహిత్య పరంగా అనుబంధం ఉందని ఆయన సాహిత్య కార్యక్రమాలు అనేకంగా నిర్వహించారని తెలిపారు. విశ్వబ్రాహ్మణులు ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ అధ్యక్షులు దాసో శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు శ్రీపాద కృష్ణమాచారి.కొండోజు కృష్ణమాచారి. ఆర్థిక కార్యదర్శి పర్వతం నరేంద్రబాబు. విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు సొల్లేటి లక్ష్మణ్. సంస్థ కార్యవర్గ సభ్యులు దాసోజు యాదగిరి. దాసోజు బ్రహ్మాచారి. చెల్లేటి లక్ష్మణ్. చెల్లేటి హేమావతి. రాఘవాచారి. కూరెల్ల మదనాచారి. కూరెళ్ళ వెంకటేశ్వర్లు. విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ పరిచయ వేదిక కన్వీనర్ పగటిమర్రి వెంకటాచారి. దాసుజు రవి. బీష్మాచారి.మహిళా సభ్యులు రోజు.హైమావతి.కంచరపల్లి ఉమాదేవి ఈ తదితరులు పాల్గొని ప్రసంగించారు. సందర్భంగా పెందోట సోము మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా సమాజ శ్రేయస్సుకు తమ వంతు బాధ్యతగా నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను గుర్తించి విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ విశ్వకర్మ లెజెండ్ అవార్డ్స్ ఇవ్వడం పట్ల యాజమాన్యానికి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు

## ప్రజా సమస్యలను సత్వరమే
# పరిష్కరించాలి : కలెక్టర్ గౌతమ్



మేడ్చల్ కలెక్టరేట్( ట్రైమ్‌టుడే ): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అప్పటికప్పుడే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదు ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో 90 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు
# కృషి చేయండి



నల్లగొండ జిల్లా ప్రతినిధి. జూన్ 10. (క్విక్ టుడే) : ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా క్లీన్ హోమ్ -గ్రీన్ హోమ్ ప్రోగ్రాంలిఆధ్వర్యంలో జూన్ నెల మొత్తము పర్యావరణ రక్షణ మాసంగా జరుపుకోవాలని నిర్ణయించారు దీనిని పురస్కరించుకొని ఈ నెల మొత్తం ప్రతిరోజు పర్యావరణాన్ని కాపాడుట కొరకు వివిధ ప్రాంతాలలో పదివేల (10,000) మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనైనది. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం మిర్యాలగూడ రోడ్డులోని జూబ్లి హిల్స్ కాలనీలిలో క్లీన్ హోం గ్రీన్ హోమ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మనిరాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినైనది. దీనికి ముఖ్యఅతిథిగా చిట్యాల రాజు ఏఈ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం వాతావరణంలో పెను మార్పులు వచ్చి ఎన్నడు లేనివిధంగా 45 డిగ్రీ నుండి48 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత పెరిగి విపరీతమైనటువంటి ఎండలు కొట్టినాయి దీనిని అరికట్టాలంటే ప్రతి ఒక్కర%శీ% కనీసం ఒక్క మొక్కైన నాటి పెంచే బాధ్యత తీసుకోవాలని వార్డు ప్రజలను కోరారు..ఈ కార్యక్రమలో గోలి విజయ్ కుమార్ వేముల శేఖర్ , గాదె లింగస్వామి, సువర్చల,యామిని, యువరాజు, హర్షిత, సృజన మొదలగువారు పాల్గొన్నారు.

## పి.సైదులు పదవీ
# విరమణ సన్మాన సభ




నల్లగొండ జిల్లా ప్రతినిధి.జూన్ 10.( క్విక్ టుడే ) : నల్గొండ జిల్లా పంచాయత్ రాజ్ డిపార్ట్మెంట్ లో 39 సంవత్సరాలుగా సేవలందించి గత నెల మే 31 వ తారీకున పదవీ విరమణ పొందిన జెడ్పిహెచ్ఎస్ మామిడాల రికార్డు అసిస్టెంట్ పి సైదులు సన్మాన సభ జిల్లా పరిషత్ కార్యాలయము మీటింగ్ హాల్ నందు పం. రా మి. ఉ. జిల్లా అధ్యక్షులు కొప్పు రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు .ఈ కార్యక్రమమునకుముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి , జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి యన్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉపముఖ్య కార్యనిర్వాహనాధికారి , బి శ్రీనివాసరావు , నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పం. మి. ఉ. రాష్ట్ర అధ్యక్షులుఏపాలా సత్యనారాయణ రెడ్డి , పం. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. సోమేశ్ , కార్యాలయ సిబ్బంది తదితరులు హాజరైనారు.



## అంతర్జాతీయ స్థాయిలో
# గుర్తింపు పొందాలి

### జీవకల ఉట్టిపడేలా బొమ్మలు గీస్తున్న దాచేపల్లి ఉదయశ్రీ
### అమ్మానాన్నల ప్రోత్సాహం మరువలేనిది
### కొండాయిగూడెం గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థిని








పినపాక జూన్ 10, క్విక్ టు డే న్యూస్ : ఎక్కడో మారుమూల ప్రాంతం గ్రామంలో పుట్టిన యువతి ఇంతై వటుడింతై అన్న చందంగా తను అందంగా వేసిన ఛాయ చిత్రాలతో పలువురిని అబ్బుర పరుస్తోంది. కళ్ళకు కట్టినట్లు తన ప్రతిభతో అబ్బా..! ఎంత బాగుందో...!! అని ఆశ్చర్య చకితులను చేస్తోంది. అంతేకాదు ప్రముఖుల ప్రశంసలు పొందుతోంది. అంతేకాదు ఇంస్టాగ్రామ్ లో తనకంటూ ఫాలోవర్స్ ను పెంచుకొని తాను గీసిన బొమ్మలను అమ్ముడ్ను పోయేలా చేస్తుందంటే ఉదయ్ శ్రీ గీసిన బొమ్మలు ఎంత అందంగా జీవకల ఉట్టి పడేలా గీస్తుందో



అర్థం చేసుకోవచ్చు. ఖమ్మం జిల్లా మణుగూరు మండలం లోని కొండాయగూడెంకు చెందిన దాచేపల్లి శ్రీనివాసరావు జ్యోతి దంపతుల కూతురు ఉదయశ్రీ, పాఠశాలలో చదువుతున్న రోజుల నుంచే బొమ్మల చిత్రాలు వేయడంలో ఆసక్తి కనబరిచేది, కొందరు పిచ్చి గీతలు, ఏంటా బొమ్మలు అని ఎగతాళి చేసినా, అవమానించినా ఏమాత్రం పట్టించుకోలేదు కదా వాటినే ప్రోత్సాహంగా తీసుకొని రెట్టింపు ఉత్సాహంతో తనలోని ప్రతిభకు మరింత మెరుగులు దిద్దుకుంది. గోదావరి పరివాహక ప్రాంతమైన రామానుజవరం గ్రామపంచాయతీలోని కుండాయిగూడెం గ్రామంలో జన్మించిన దాచేపల్లి ఉదయశ్రీ చిన్నతనం నుండి హైస్కూల్లో బొమ్మలు వేస్తూ తోటి విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, అభిమానులు ఇలా ఎందరెందరో ఉదయశ్రీ వేసిన బొమ్మలను చూసి పలువురు ప్రశంసల జల్లులు కురిపించేవారు. ముఖ్యంగా జన్మనిచ్చిన తల్లిదండ్రులు శ్రీనివాస్ జ్యోతి మరింత ప్రోత్సాహం అందించడంతో పాటు తన తల్లి జ్యోతి చిత్రాన్ని గీయడంతో జ్యోతి కూతురు వేసిన బొమ్మను చూస్తూ సంతోషించి ఉదయశ్రీ కి 500 రూపాయలు బహుమతిగా అందించడం తో ఉదయశ్రీ లో పెయింటింగ్ ఆసక్తి మరింత పట్టుదల నెలకొంది. ఈ నేపథ్యంలో



హైస్కూల్లో తన తోటి విద్యార్థిని సుస్మిత స్కూల్లో జరిగే ప్రతి పోటీల్లో, ప్రతిసారి ఫస్ట్ ప్రైజ్ తీసుకోవడంతో ఉదయశ్రీ లో పట్టుదల పెరిగి పెయింటింగ్లో మరింత ప్రత్యేక శ్రద్ధ పట్టుదల కనబరిచి రాజేష్ అనే విద్యార్థి ద్వారా మెలకువలు నేర్చుకుని. మండల స్థాయిలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీల లో పాల్గొని ప్రథమ బహుమతి గెలుచుకుంది ఉదయశ్రీ. ఇక అప్పటినుండి ఆమెలో కసి మరింత పెరిగి డ్రాయింగ్ లో జీవకల ఉట్టిపడేలా బొమ్మలు వేస్తూ పలువురునీ ఆకర్షిస్తోంది. ఉదయశ్రీ వేస్తున్న బొమ్మలను ఇంస్టాగ్రామ్ లో చూస్తూ పలువురు ఫాలోవర్స్ అభినందనలు తెలియజేస్తున్నారు. దాచేపల్లి ఉదయశ్రీ ప్రస్తుతం హైదరాబాద్ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ సివిల్ ఇంజనీర్గా ఫైనల్ ఇయర్ చదువుతుంది. తండ్రి శ్రీనివాసరావు తల్లి జ్యోతి పాల వ్యాపారం చేస్తూ తనకున్న భూమిలో వ్యవసాయం చేస్తూ చదివిస్తున్నారు. పదవ తరగతిలో 9.7 ర్యాంకు రావడంతో మాసబ్ ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ లో డిప్లమో కంప్లీట్ చేసి, అనంతరం మల్లారెడ్డి కాలేజీలో. బీటెక్లో ఫ్రీ సీట్ సంపాదించి సివిల్ ఇంజనీర్ గా ఫైనల్ ఇయర్ చదువుతుంది. పెయింటింగ్ లలో ఇంకా బాగా నేర్చుకుని బొమ్మలు వేస్తూ ఇంటర్నేషనల్ స్థాయి గుర్తింపు తెచ్చుకోవాలని ఉందని అన్నారు. ఉదయశ్రీ కి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావాలని కోరుకుందాం ఆల్ ది బెస్ట్..

## నేడు "నర్మద" సస్పెన్స్
# థ్రిల్లర్ మూవీ ప్రివ్యూ షో

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూన్ 10(క్విక్ టుడే): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కళాకారులచే నూతనంగా నిర్మించబడిన "నర్మద" సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ యొక్క ప్రివ్యూ షో కార్యక్రమం మంగళవారం సాయంత్రం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావును ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం నేపథ్యంలో సోమవారం మద్దెల శివకుమార్ ఎమ్మెల్యేని కలిసి చిత్రం తీరును వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మద్దెల శివకుమార్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎందరో మహా కళాకారులకు సినీ కళాకారులకు రంగస్థల నటులకు ప్రసిద్ధి చెందినదని పేర్కొన్నారు. సెలబ్రిటీ సొసైటీ సౌమిక సంహిత్ సిల్వర్ స్క్రీన్స్ వారి నేతృత్వంలో నూతన చిత్రం నర్మద కార్యక్రమం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ పెట్రోల్ బంక్ పక్కన గల ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రదర్శితం కాబోతుందని ఈ కార్యక్రమానికి కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అనంతరం యూనిట్ సభ్యులందరూ ఎమ్మెల్యే సాంబశివరావుని పట్టు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ



కార్యక్రమంలో నర్మద చిత్రం నిర్మాత ఆళ్ల రాఘవ చిత్ర సమర్పకులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ చిత్ర దర్శకులు సుభాకర్ చిత్ర నటీనటులు తాండూర్ ధనరాజ్ శ్రీవర చిత్ర గాయకులు అపరబాలు అల్లిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణితోనే సత్వర
# సమస్యలు పరిష్కారం

### మేయర్ జక్క వెంకట్ రెడ్డి

పీర్జాదిగూడ, (ట్రైమ్‌టుడే ) : మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ త్రిలేశ్వర్ రావు కలిసి ప్రారంభించి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతి పత్రాలను స్వీకరించారు. ప్రజా వాణిలో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే ధ్యేయంగా తాముపని చేస్తామన్నారు. సుమారు 32 అర్జీలు అందాయని పలు సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు మిగిలిన వాటిని ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జ్యోతి,ఏఈ బిక్షపతి, టిపిఓ అలీ పాష, ఎలక్ట్రికల్ ఏఈ హరినాథ్, జలమండలి వెంకటేష్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ పాల్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



టైమ్ టుడే
The New Generation Telugu Daily
జూన్ 11 మంగళవారం 2024
మేడ్చల్ MEDCHAL

## ప్రజా సమస్యల సత్వర

# పరిష్కారానికే ప్రజావాణి

### మేయర్ జక్క వెంకట్ రెడ్డి



పీర్జాదిగూడ, (టైమ్‌టుడే ) : మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ త్రిలేశ్వర్ రావు కలిసి ప్రారంభించి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతి పత్రాలను స్వీకరించారు. ప్రజా వాణిలో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే ధ్యేయంగా తాముపని చేస్తామన్నారు. సుమారు 32 అర్జీలు అందాయని పలు సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు మిగిలిన వాటిని ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జ్యోతి,ఏఈ బిక్షపతి, టిపిఓ అలీ పాష, ఎలక్ట్రికల్ ఏఈ హరినాథ్, జలమండలి వెంకటేష్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ పాల్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే

# పరిష్కరించాలి : కలెక్టర్ గౌతమ్



మేడ్చల్ కలెక్టరేట్( టైమ్‌టుడే ): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అప్పటికప్పుడే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదు ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో 90 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# అమిత్‌షాకు శుభాకాంక్షలు

కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కొలువుదీరిన వేళ ఢిల్లీలో అమిత్ షా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

(మేడ్చల్ / టైమ్‌టుడే)

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయండి



నల్లగొండ జిల్లా ప్రతినిధి. జూన్ 10. (క్విక్ టుడే) : ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా క్లీన్ హెూమ్ -గ్రీన్ హెూమ్ ప్రోగ్రాంలిఆధ్వర్యంలో జూన్ నెల మొత్తము పర్యావరణ రక్షణ మాసంగా జరుపుకోవాలని నిర్ణయించారు దీనిని పురస్కరించుకొని ఈ నెల మొత్తం ప్రతిరోజు పర్యావరణాన్ని కాపాడుట కొరకు వివిధ ప్రాంతాలలో పదివేల (10,000) మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనైనది. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం మిర్యాలగూడ రోడ్డులోని జూబ్లీ హిల్స్ కాలనీలిలో క్లీన్ హెూం గ్రీన్ హెూమ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మనిరాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినైనది. దీనికి ముఖ్యఅతిథిగా చిట్యాల రాజు ఏఈ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం వాతావరణంలో పెను మార్పులు వచ్చి ఎన్నడు లేనివిధంగా 45 డిగ్రీ నుండి48 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత పెరిగి విపరీతమైనటువంటి ఎండలు కొట్టినాయి దీనిని అరికట్టాలంటే ప్రతి ఒక్కర%శీ% కనీసం ఒక్క మొక్కైన నాటి పెంచే బాధ్యత తీసుకోవాలని వార్డు ప్రజలను కోరారు..ఈ కార్యక్రమలో గోలి విజయ్ కుమార్ వేముల శేఖర్ , గాదె లింగస్వామి, సువర్చల,యామిని, యువరాజు, హర్షిత, సృజన మొదలగువారు పాల్గొన్నారు.

## పార్కింగ్ సదుపాయం లేని

# వ్యాపార సముదాయాలు

**మాల్స్ దుకాణాల ఎదుట రోడ్లపై అడ్డగోలు**
**పార్కింగ్‌తో అవస్థలు పడుతున్న జనం**
**ట్రాఫిక్ పోలీస్ అధికారులు దృష్టి సారించాలి**
**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



కుషాయిగూడ టైమ్‌టుడే ): ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో వ్యాపార సముదాయాలు(మాల్స్) దుకాణాల ఎదుట కొనుగోలుదారులు రోడ్లపై వాహనాలను అడ్డగోలుగా పార్కింగ్ చేయడం మూలంగా అంబులెన్స్ లు సైతం ట్రాఫిక్ చక్రబంధంలో ఇరుకుంటున్నాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. జనాలు పాదచారులు అవస్థలు పడకుండా ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ పై నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. సోమవారం కుషాయిగూడ పోచమ్మ గుడి నుంచి డీమార్ట్ శివ సాయి నగర్ వాసవి శివనగర్ రహదారిలో స్థానికులు, ట్రాఫిక్ పోలీసులతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయిలో కాలినడకన పర్యటించి ట్రాఫిక్ పరిస్థితులను సమీక్షించారు. వీకెండ్స్ సెలవు దినాలలో ఉదయం సాయంత్రం వేళల్లో కుషాయిగూడ పోచమ్మ గుడి డి మార్ట్ వాసవి శివ నగర్ దారిలో వాహనాలను రోడ్డుకు ఇరువైపులా అడ్డగోలుగా పార్కింగ్ చేస్తున్నారని గుర్తించారు. గుడి డిమార్ట్ వరకు 200 మీటర్ల దారిలో రాకపోకలకు అరగంట పైనే సమయం పడుతుండగా పాదచారులు అడుగు తీసి నడవలేని స్థితి ఏర్పడుతుందన్నారు. ఇందులో మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, కుషాయిగూడ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ మల్లేష్, చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు నాయకులు ఎంపల్లి పద్మారెడ్డి, నేమూరి మహేష్ గౌడ్, నాగేశ్వరరావు, కనకరాజు గౌడ్, నరసింహారెడ్డి, గుమ్మడి జంపాల్ రెడ్డి, కనకయ్య, గంప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ నృత్యంలో అత్యున్నత

# ప్రతిభ కనబరిచిన మోక్షాద్ధృతి

### మోక్షాద్ధృతికి నృత్య తరంగిణి అవార్డు అందజేత



ఘట్ కేసర్( టైమ్‌టుడే ):శాస్త్రీయ నృత్య ప్రదర్శనలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనపరిచి తన నృత్యంతో ఆహుతులు, అతిథులు, గురువులను మెప్పించిన మోక్షాధృతి నృత్య తరంగిణి అవార్డును అందుకుంది. నగరంలోని తెలంగాణ సారస్వత పరిషత్తులో తెలంగాణ రాష్ట్ర 10వ వార్షికోత్సవ సాంస్కృతిక సంబురాలు, సరాగాలలో భాగంగా శ్రీ మహతి అకాడమి, తెలంగాణ కళాజాగృతి ఫౌండేషన్ లు సంయుక్తంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలో నృత్య కళాకారులు శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ ప్రదర్శనలో ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎస్ ఎఫ్ సీ నగర్ కు చెందిన మోక్షాధృతి అత్యుత్తమ ప్రదర్శన నిర్వహించి నృత్య తరంగిణి అవార్డును అందుకుంది. ఈ సందర్భంగా నాట్య గురువు డాక్టర్ జాన్సీ రామ్, మహతి అకాడమి చైర్మన్ డాక్టర్ జయశ్రీ శర్మ, తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ సెక్రెటరీ ఎం రామదాసు లు మోక్షాధృతిని అభినందించి ఆవార్డును అందజేశారు. మరెన్నో వేధికలపై నృత్య పరిమళాలను అందించి మంచి ఉజ్వల భవిష్యత్ కు నాంది పలకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాలకు చెందిన కళాకారులు, నాట్య గురువులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పి.సైదులు పదవీ

# విరమణ సన్మాన సభ



నల్లగొండ జిల్లా ప్రతినిధి.జూన్ 10.( క్విక్ టుడే ) : నల్గొండ జిల్లా పంచాయత్ రాజ్ డిపార్ట్మెంట్ లో 39 సంవత్సరాలుగా సేవలందించి గత నెల మే 31 వ తారీకున పదవీ విరమణ పొందిన జెడ్పిహెచ్ఎస్ మామిడాల రికార్డు అసిస్టెంట్ పి సైదులు సన్మాన సభ జిల్లా పరిషత్ కార్యాలయము మీటింగ్ హాల్ నందు పం. రా మి. ఉ. జిల్లా అధ్యక్షులు కొప్పు రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు .ఈ కార్యక్రమమునకుముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి , జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి యన్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉపముఖ్య కార్యనిర్వాహనాధికారి , బి శ్రీనివాసరావు , నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పం. మి. ఉ. రాష్ట్ర అధ్యక్షులుఏపాలా సత్యనారాయణ రెడ్డి , పం. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. సోమేశ్ , కార్యాలయ సిబ్బంది తదితరులు హాజరైనారు.